
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 106 | గురువారం 30 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## ఆగస్టు 7 నుంచి 10 వరకు తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

### గోడపత్రికలు, బుక్‌లెట్లను ఆవిష్కరించిన టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 30**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్న పవిత్రోత్సవాల గోడపత్రికలు, బుక్‌లెట్లను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో ఆవిష్కరించారు.

**ఆగస్టు 7న అంకురార్పణతో శ్రీకారం**

ఆగస్టు 7వ తేదీ సాయంత్రం అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయ పవిత్రత పరిరక్షణే పవిత్రోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి సందర్భాల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయితే యాత్రికులు లేదా ఆలయ సిబ్బంది ద్వారా తెలియక జరిగే దోషాల నివారణ, ఆలయ పవిత్రతను కాపాడడం కోసం ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**మూడు రోజుల పాటు వైదిక వైభవం**

పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సాయంత్రం సీతారామలక్ష్మణుల బంగారు తిరుచ్చి తిరువీధి ఉత్సవం, భాష్యకార్ల సన్నిధిలో ఇయల్‌పడి ఆరగింపు, శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం జరుగుతాయి. రెండో రోజు ఉదయం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం పవిత్ర సమర్పణ తదితర విశిష్ట క్రతువులు చేపడతారు. మూడో రోజు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి. ప్రతిరోజూ స్నపన తిరుమంజనం -- తిరువీధి ఉత్సవం ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం స్నపన తిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులకు ప్రత్యేక అవకాశం గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు చివరి రోజు ఒక పవిత్రం ప్రసాదంగా అందజేస్తారు. ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు పవిత్రోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ మరియు అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, డిప్యూటీ ఈవో శ్రీమతి బి. నాగరత్న, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఎ. ఎం. సురేశ్ బాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి అన్నీ దుర్మార్గపు

# ఆలోచనలే

అసలు యాక్సిడెంట్ కేసును హత్య కేసుగా ఎలా మారుస్తారు?

'ఈ రోజు రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు జరగుతున్నాయనే దానికి ఇదే నిదర్శనం. కనీసం మానవతా విలువలు లేకుండా మంచితనానికి పాతరేశారు

నీట్ రాసి.. తన తండ్రిలాగా డాక్టర్ అవ్వాలని అనుకున్నాడు సీదిరి కుమారుడు

తెలిసో తెలియకుండా యాక్సిడెంట్ చేశాడు. కానీ కేసును ట్విస్ట్ చేసి హత్య చేశాడని, కుట్ర చేసి సీదిరి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.



**శ్రీకాకుళం**

మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు కుటుంబంపై చంద్రబాబు సర్కార్ కుట్రకు పాల్పడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. యాక్సిడెంట్‌ను హత్య కేసుగా మార్చి సీదిరి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కుట్రలకు తెరలేపిందన్నారు. అసలు యాక్సిడెంట్ కేసును హత్య కేసుగా ఎలా మారుస్తారు? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. అంపోలు జైలులో ఉన్న సీదిరిని పరామర్శించేందుకు వెళ్లిన వైఎస్ జగన్.. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి సర్కారు అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'ఈ రోజు రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు జరగుతున్నాయనే దానికి ఇదే నిదర్శనం. కనీసం మానవతా విలువలు లేకుండా మంచితనానికి పాతరేశారు. నీట్ రాసి.. తన తండ్రిలాగా డాక్టర్ అవ్వాలని అనుకున్నాడు సీదిరి కుమారుడు.

- మిగతా 2లో



## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం

- రాజ్యసభకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు
- కేంద్రంపై ప్రతిపక్ష నేత ఖర్గే విమర్శలు
- అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్
- రాజకీయాల కోసమే బిల్లు తెచ్చారని ఆరోపణ
- పేపర్ లీక్‌లపై అమలు వ్యవస్థ బలోపేతం చేయాలని సూచన



## చంపిన హంతకులను పరామర్శిస్తారా?

### జగన్ పర్యటనపై మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

### క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న వ్యక్తులు ఎలా ఉంటారో చెప్పేందుకు జగనే నిదర్శనమన్న కొల్లు రవీంద్ర

**అమరావతి**

వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ చేసిన బైక్ యాక్సిడెంట్‌లో దానయ్య అనే గొర్రెల కాపరి మృతి చెందిన కేసులో అరెస్టయిన అప్పలరాజును వైసీపీ అధినేత జగన్ పరామర్శించడంపై ఏపీ మంత్రులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుడి కుటుంబాన్ని వదిలేసి, నిందితులను జగన్ పరామర్శించడం దారుణమని మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి మండిపడ్డారు.

వేలాదిగా పేరుకుపోయిన

## దరఖాస్తులు

తెలంగాణలో కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్..

తెలంగాణలో పేరుకుపోతున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ దరఖాస్తులు

రెండు రోజుల్లో జారీ చేయాలన్న నిబంధన అమలు కాని వైనం

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో 50,000కు పైగా దరఖాస్తులు

## విద్యార్థులపై పెల్లెట్ గన్స్..

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

పెల్లెట్ గన్స్ వాడకంపై సుప్రీంకోర్టు విచారణ

పిటిషన్ సవరించాలని పిటిషనర్లకు కోర్టు సూచన



## 108 పరుగులు 7 ఫోర్లు 7 సిక్సర్లతో

## కడప జిల్లా జట్టుపై అద్భుత బ్యాటింగ్

## చిత్తూరు జట్టుపై వీఎంఎస్ గిరినాథ్ 162 పరుగులు

## సీనియర్ అంతర్ జిల్లాల సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

# మచ్చా దత్త రెడ్డి గిరినాథ్ అద్భుత సెంచరీలు





**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జూలై 30**

అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి మరోసారి అద్భుత సెంచరీ సాధించారు సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో కడప జిల్లా జట్టుపై 108 పరుగులు ఏడు ఫోర్లు 7 సిక్సర్ల సాయంతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు రెండవ పోటీ కర్నూలు చిత్తూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో కర్నూలు జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ వీఎంఎస్ గిరినాథ్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో చిత్తూరు జట్టుపై 162 పరుగులు

- మిగతా 2లో



# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.



**రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్**

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు.

"ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

**కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్**

కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్? ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

**గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష**

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## 'ఎన్నిసార్లు చెప్పాలి'

# జమ్మూకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

జమ్మూకశ్మీర్‌పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఏ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్‌ను షేర్ చేస్తూ, "నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి" అనే క్యాప్షన్‌ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్?స్టా పోస్టులో "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్? కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది" అని తేల్చిచెప్పింది.



"ప్రస్తుతం పాకిస్థాన్? అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్?లో ఉన్న జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్?లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

**ఫ్యాక్ట్ చెక్?**

భారత విదేశాంగ శాఖ తన ఎక్స్? ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్? తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్ భారత్?లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్? 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్?కు? పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్? అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్?వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు.

ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్? ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్?తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్?కోట్?, మిర్పూర్? ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

**పీఓకేలో నిరసనలు**

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, నిరసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ), అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్? వైపు మార్చ్?కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్? 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్?కోట్?లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్? పాకిస్థాన్? అధికారులను కోరింది.

# విద్యార్థులపై వేధింపులు ఆగకపోతే మళ్లీ ఉద్యమం

నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై నిరసనలు తెలిపిన విద్యార్థులపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వెంటనే నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే త్వరలోనే మరోసారి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిసామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హెచ్చరించారు. దిల్లీ విమానాశ్రయం వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తమ భవిష్యత్తు, హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్, పెలెట్ గన్స్ వంటి చర్యలు తీసుకోవడం తీవ్రంగా ఖండించారు. జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం జరిగిందని అభిజీత్ దిప్కే ఆరోపించారు. వారిని ఉగ్రవాదుల మాదిరిగా పెల్లెట్ గన్స్?తో లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటివి చేయకూడదని, విద్యార్థులు తమ భవిష్యత్, హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం తగదని తెలిపారు. ఇలాగే వేధించడం కొనసాగిస్తే మళ్లీ ప్రజల్లోకి వెళ్లి ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. మరోసారి ఆందోళన చేపడతారా? అనే ప్రశ్నకు స్పందించిన దిప్కే, ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తప్పకుండా మరో ఉద్యమం ఉంటుందని చెప్పారు. అది త్వరలోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జెన్-జెడ్ యువతపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై దిప్కే స్పందించారు. ఆమె వ్యాఖ్య లను ఎవరు సీరియస్‌గా తీసుకుంటారని కొట్టిపారేశారు. మరోవైపు జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన సీజేపీ నిరసనలు, చలో సంసద్ సందర్భంగా రాళ్లతో నిండిన ట్రక్కు కనిపించడంపై దిల్లీ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. సోషల్? మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ లారీకి నిరసన కార్యక్రమాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు. వాటికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం, వివాదాస్పదంగా మారిన ట్రక్కును జులై 16న జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కేసులో స్వాధీనం చేసుకున్నారు. ఈఈసీఓ వ్యాన్?ను ట్రక్కు ఢీకొనడం వల్ల ఆరుగురు గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్?లో ఎఫ్?ఐఆర్? నంబర్ 65/2026 నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ట్రక్కును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న ట్రక్కును చట్టపరమైన ప్రక్రియలో భాగంగా, భద్రత దృష్ట్యా మొదట సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తగినంత స్థలం లేకపోవడం వల్ల తాత్కాలికంగా బయట పార్క్ చేసినట్లు పేర్కొన్నారు.




## మచ్చా దత్త రెడ్డి గిరినాథ్ అద్భుత సెంచరీలు

-మొదటిపేజీ తరువాయి

సాధించారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్ అంతర్ జిల్లాల సౌత్ జోన్ క్రికెట్ పోటీలుఅనంతపురం ఆర్డిటి మైదానం నందు ప్రారంభమయ్యాయి సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి అనంతపురం కడప జట్ల మధ్య కోటి ప్రారంభమైంది టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కడప జిల్లా జట్టు 34 4 పరుగులు సాధించింది రెండో రోజు ఆటలో అనంతపురం జిల్లా జట్టు 321 పరుగులు సాధించింది అందులో అనంతపురం జిల్లా బ్యాట్స్మెన్ మచ్చ దత్తారెడ్డి 108 పరుగులు రోహిత్ రోషన్ 39 పరుగులు వీరారెడ్డి 46 పరుగులు రాజకుల్లాయప్ప 39 పరుగులు సాధించారు 321 పరుగులకు అనంతపురం జిల్లా జట్టు ఆల్ అవుట్ అయింది కడప బౌలర్లు చెన్నారెడ్డి రెండు వికెట్లు వరుణ్తేజ రెడ్డి 2 వికెట్లు విజయ్ భార్గవ్ రెండు వికెట్లు షరీఫ్ 2 వికెట్లు తీసుకున్నారు తర్వాత రెండవ ఇన్నింగ్ లో రెండవ రోజు ఆట మూసే సమయానికి కడప జట్టు మూడు వికెట్లు కోల్పోయి 105 పరుగులు సాధించింది కడప జట్టు ఆటగాళ్లు విజయరామరెడ్డి ఇరవై పరుగులు చేశారు ధనుష్ 22 పరుగులతో బ్యాటింగ్లో చేస్తున్నారురేపు మూడవరోజు పోటీ అనంతపురంలోని ఆర్డిటి మైదానం నందు జరుగుతుంది రెండవ పోటీలు కర్నూలు చిత్తూరు జట్ల మధ్య జరుగుతుంది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 320 పరుగులు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు కర్నూలు జట్టులోని బ్యాట్స్మెన్ రంజి క్రికెటర్ వి ఎం ఎస్ గురునాథ్ 162 పరుగులు సాధించారు మిగిలిన బ్యాట్స్మెన్ ఎవరూ పెద్దగా రాణించలేకపోవడంతో282 పరుగులు చేసింది మొదటి ఇన్నింగ్ లో తర్వాత రెండో రోజు బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు రెండో ఇన్నింగ్లో ఆట ముగిసే సమయానికి 137 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది రేపు మూడవరోజు ఆట కొనసాగుతుందని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి తెలిపారు మొత్తం 20 రోజులపాటు అనంతపురం జిల్లాలో సౌత్ జోన్ సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో అనంతపురం, కర్నూలు కడప చిత్తూరు నెల్లూరు జట్లు పాల్గొంటారని ఆటలు అద్భుతంగా రాణించిన వారిని సౌత్ జోన్ జట్టుకు ఎంపిక చేస్తారని అధ్యక్షులు శ్రీనాథ్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి తెలిపారు

## చంద్రబాబువి అన్నీ దుర్మార్గపు ఆలోచనలే

-మొదటిపేజీ తరువాయి

తెలిసో తెలియకుండా యాక్సిడెంట్ చేశాడు. కానీ కేసును ట్విస్ట్ చేసి హత్య చేశాడని, కుట్ర చేసి సీదిరి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. అనుకోని పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదం జరిగితే.. ఆ పిల్లాడి జీవితాన్ని నాశనం చేయాలని చూడటం ఎంతవరకు సరైంది. బీసీల్లో సీదిరి మంచి నాయకుడు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కాబట్టి. చిన్న పిల్లాడు చేసిన యాక్సిడెంట్‌ను కుట్రగాను. హత్యగాను చిత్రీకరించి సీదిరి కుటుంబాన్ని ఇరికించే కార్యక్రమం ఎంతవరకు ధర్మం. అతిసామాన్యమైన కుటుంబం నుంచి వచ్చి వైద్యుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అప్పల రాజును ఇబ్బంది పెట్టేలా తన కెరీర్‌ను నాశనం చేయాలని దుర్మార్గకపు ఆలోచన చేస్తున్నారు.

18 ఏళ్ల విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తున్న చంద్రబాబు గడ్డి తింటున్నారా?. మనిషా? రాక్షసుడా?. ఇదే టీడీపీ నేతలు ఎవరైనా చేస్తే ఇలాగే శిక్షలు విధిస్తారా?. ఇదే శ్రీకాకుళం ఎమ్మెల్యే, పాతపట్నం ఎమ్మెల్యే యాక్సిడెంట్ చేస్తే.. ఈ కేసుల్లో ఎవరిని అరెస్టు చేశారు. ఒక్కొక్కరికి ఒక్కోలా చేస్తే వ్యవస్థ బతకదు. చంద్రబాబు విష విత్తనాలు నాటుతున్నారు. అదే వ్యవస్థను నాశనం చేస్తున్నారు.

హత్య చేసేందుకు ప్రయత్నం చేస్తే.. ప్రమాదంలో గాయపడ్డ బాధితుడ్ని రక్షించేందుకు సీదిరి కుమారుడు ప్రయత్నించాడు. 108కి ఫోన్ చేశాడు. సీపీఆర్ చేశాడు. సీదిరి సైతం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు యాదవ మంత్రిని పంపించి ర్యాలీలు చేస్తారా?. అదే చంద్రబాబుకు బాధిత కుటుంబానికి మంచి చేయాలన్న మనసుంటే ఇరు కుటుంబాల మధ్య సయోధ్య చేకూర్చి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చేసే ప్రయత్నం చేయాలి. పేదలంటే ప్రేమలేదు. బీసీలను ఓటు బ్యాంకు కోసం వాడుకుంటాడు. చంద్రబాబుకు బీసీలు కాదు యాదవులంటేనే ప్రేమలేదు. ప్రకాశం జిల్లాలో యాదవ కుటుంబం దాడి చేసి తిరిగి ఆ కుటుంబంపైనే కేసు పెట్టించిన ఘనుడు చంద్రబాబు. చరిత్రలో తొలిసారి యాదవ మహిళను వైఎస్సార్‌సీపీ విశాఖ మేయర్‌ని చేసింది. ఆ తర్వాత చంద్రబాబు కుట్రతో ఆమెకు పదవిని దూరం చేశాడు. విశాఖలో యాదవ భవన్‌ను పూర్తి కాకుండా అక్కడో కుట్ర. మత్స్యకారులు ప్రమాదానికి గురైతే కనీసం వాళ్ల కుటుంబ సభ్యుల్ని పరామర్శించలేదు. వైఎస్ జగన్ వెళ్లాడు. బాధితుల్ని పరామర్శించాడు. ఫిషింగ్ హార్బర్‌లను అమ్ముకుంటుంటున్నాడు. మత్స్యకారుల జీవితాల్ని నాశనం చేస్తున్నాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లేదు. అమ్మఒడి లేదు. నోరు తెరిస్తే అబద్ధాలు, చేస్తే మోసాలు. ప్రశ్నిస్తే వాళ్లమీద తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలు, జీవితాలు నాశనం అవుతాయన్న జ్ఞానం లేదు. సీదిరి అప్పల రాజు కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తోంది. అప్పల రాజు విషయంలో న్యాయం గెలుస్తోంది. త్వరలో ఆయన జైలు నుంచి బయటకు వస్తారు' అని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

విద్యార్థులపై జరిగిన పోలీసు దాడికి సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయటంతోపాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని ప్రధాని మోదీని కోరారు. దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన రాహుల్‌గాంధీ, సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు జరిపిన వారంతా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే పనిచేస్తారని రాహుల్ ఆరోపించారు. అయితే, దెబ్బలు తిన్న ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం జరిగేలా కచ్చితంగా చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులపై జరిగిన దాడులకు సంబంధించి తమ దగ్గర ఫోటోలు, వీడియోలన్నింటినీ సేకరించామన్నారు. మరోవైపు, లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయితే బీజేపీ, ఆర్?ఎస్?ఎస్ లేదా మరెవరికీ తాను ఎప్పటికీ క్షమాపణలు చెప్పబోనని రాహుల్ తేల్చిచెప్పారు. సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

"జులై 25న కొన్ని ప్రశ్నలు సంధిస్తూ హోంమంత్రి అమిత్‌షాకు నేను లేఖ రాశా. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకపోతే ఎవరు ఆ పని చేశారని అడిగా. విద్యార్థులపై దాడికి అమిత్‌షా బాధ్యులని నేను చెప్పా. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. అయితే, ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే దిల్లీ వీధుల్లో విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ గన్ తగిలి ఒక యువకుడి కన్ను కోల్పోవాల్సి వచ్చింది. పెల్లెట్ గన్ తగిలి గాయమైనట్లు ఎయిమ్స్ మెడికల్ సర్టిఫికెట్ చూశా. అత్యంత దారుణంగా ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు."

**'ఫేషియల్ రికగ్నిషన్, బజరంగ్ దళ్ దాడులకు పాల్పడుతున్నారు'**

మరోవైపు, శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని రాహుల్? పేర్కొన్నారు. హోం మంత్రి, ఆయన భావజాలం కలిగిన వారు తెరవెనుక ఉండి ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. "వారు 'ఫేషియల్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) సాంకేతికతను వాడుతున్నారు, విద్యార్థులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా బజరంగ్ దళ్‌ను వారిపై ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నాను. ఈ విషయంపై అందరి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నా. ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోందన్న విషయం ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకూ తెలియాలని నేను కోరుకుంటున్నా. వీరు మన పిల్లలు, మన భవిష్యత్తు. వారిపై దాడి చేయడం, బెదిరించడం, కొట్టడం లేదా కనీసం వారిని తాకడం కూడా ప్రభుత్వానికి తగదు. విద్యార్థులు ఎలాంటి నేరమూ చేయలేదు. ఒకవేళ వారు ఏదైనా నేరం చేసి ఉంటే, వారు నేరం చేశారని, వారికి శిక్ష పడాలని చెప్పే మొదటి వ్యక్తిని నేనే అయ్యేవాడిని. కానీ ఈ యువతీయువకులు ఏ తప్పూ చేయలేదు" అని రాహుల్ గాంధీ పేర్కన్నారు. అంతకుముందు కూడా, పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో తాను మాట్లాడకుండా బీజేపీ అడ్డుకుందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ప్రసంగంలో దిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను ప్రస్తావించినట్లు చెప్పారు.

# ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అంకుశం న్యూస్,పుట్టపర్తి,జూలై:30:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో ప్రజలకు నమ్మకం, అభివృద్ధి,సంక్షేమాన్ని అందించగా,గత వైసీపీ పాలనలో విధ్వంసం,అరాచకం, అబద్ధ ప్రచారాలే కనిపించాయని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలోని బొంతలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,మహిళలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హారతులు పట్టి,పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఓపికగా విని,సంబంధిత అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. రెండేళ్లలో రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో దేశంలోనే అత్యధికంగా మిగతా రాష్ట్రాల్లో కంటే 25.3 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని తెలిపారు.2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని,కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు.మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని,దీనిపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతుల భూముల భద్రతకు ముప్పుగా మారిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో సంతకంతో ఆ చట్టాన్ని రద్దు చేసి, రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ విస్తృతంగా పెరిగాయని,ప్రస్తుతం ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా వాటిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు.రాయలసీమ రైతాంగ అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు, రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు,వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నట్లు వివరించారు.పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.2,202.07 కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో లక్ష కోట్ల పెట్టుబడులతో పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ



ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అలాగే ఆమడగూరులో రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటవుతోందని పేర్కొన్నారు. నియోజవర్గం లో అత్యంత ప్రాధాన్యత గా భావించి 193 చెరువులు, 2 రిజర్వాయర్లు నిర్మాణాన్ని చేపట్టి వచ్చే మూడేళ్లలో అన్ని చెరువులకు కృష్ణా జలాలను అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే నా లక్ష్యం సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,మహిళలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకుంటారు

**వైసీపీకి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక**

**అంకుశం న్యూస్,అనంతపురం,జూలై:30:**



47వ డివిజన్ రంగస్వామి నగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. ఈ సందర్భంగా రెండేళ్లలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చేశారు.అలాగే తల్లికి వందనంతో పాటు పలు పథకాలపై ప్రజలు లు హర్షం వ్యక్తం చేశారు.ఏ ఇంట చూసినా కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.గత ఐదేళ్లలో పిచ్చి తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేశారనీ,సీఎం చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారనీసీబీఎన్ బ్రాండ్ తో మంత్రి నారా లోకేష్ 25లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారనీ ఒక్క రాయలసీమలోనే లక్ష కోట్లు కేటాయించేలా ప్రణాళికలు చేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లాకు లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి,పుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జట్లు తయారీ పరిశ్రమను తీసుకొచ్చారనీ ఈ రెండేళ్లలో రూ.1290కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం,మెగా డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేశారు,ఏడాదిన్నర తర్వాత దీనిపై ఏదో జరిగిందని డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారు,ఒక అబద్ధాన్ని పదే పదే నమ్మించే ప్రయత్నం చేస్తున్నారనీ గొడ్డలపార్టీకి ఇలాంటి అబద్ధాలు చెప్పడం మొదటి నుంచి అలవాటే,30-40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే వారు కూడా ఇదే చేస్తున్నారు,మంత్రి లోకేష్ గారిపై ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతుల ఆశయాలను తుంగలో తొక్కుతున్న చంద్రబాబు

**పాదయాత్ర గ్రాండ్ సక్సెస్..!**

**జిల్లా వ్యాప్తంగా చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెలకు తరలివచ్చిన రైతులు..!**

**పాదయాత్రలో కదం తొక్కిన రైతులు..!**

**మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఉష శ్రీ చరణ్ దుద్దేకుంట శ్రీధర్ రెడ్డి**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 30**



చంద్రబాబు నాయుడు పాలనలో రైతుల ఆశయాలను తుంగలో తొక్కి రైతుల వ్యతిరేక ప్రభుత్వంగా పనిచేస్తూ రైతులు కడుపు కొడుతున్నారని రైతుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాబోవు రోజుల్లో రైతుల కోసం ప్రత్యేక ఉద్యమాలు చేసి రైతులను కాపాడుకుంటామని మాజీ మంత్రి శైలజానాథ్ అన్నారు



రాయలసీమ సాగు, తాగునీటి హక్కుల కోసం రైతాంగం మరోసారి కదం తొక్కింది. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల నుంచి హంద్రీ--నీవా కాలువ వరకు నిర్వహించిన పాదయాత్రకు జిల్లా నలుమూలల నుంచి రైతులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. సాగునీరు, తాగునీటి హక్కుల కోసం అడుగులో అడుగులేశారు. మాజీ మంత్రి శైలజానాథ్, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కదిరి ఇన్‌చార్జ్ మక్బూల్, హిందూపురం ఇన్‌చార్జ్ దీపిక, మడకశిర ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప తదితరులు పాల్గొన్నారు. సభలో మాజీమంత్రి శైలజనాథ్ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హంద్రీ--నీవా ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదు టీఎంసీల తాగునీటి పథకం నుంచి 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దారని, అనంతరం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దానిని 83 టీఎంసీల సామర్థ్యానికి విస్తరించేలా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ దానిని 40 టీఎంసీలకే పరిమితం చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

హంద్రీ--నీవా కాలువకు రూ.3,800 కోట్లతో లైనింగ్ వేయడం వల్ల దాదాపు లక్ష ఎకరాల్లో భూగర్భ జలాలు తగ్గిపోయాయని, వేలాది బోర్లు ఎండిపోయాయని అన్నారు. డిస్ట్రిబ్యూటరీలు నిర్మించకుండా ప్రధాన కాలువకు లైనింగ్ వేయడం దేశంలో ఎక్కడా ఉండదని ఎద్దేవా చేశారు. టీడీపీకి డబ్బులు... రైతులకు ఎండిన బోర్లుదాదాపు రూ.4 వేల కోట్లతో లైనింగ్ వేసి కుప్పంకు నీళ్లు తీసుకెళ్లారని, టీడీపీ ఎమ్మెల్యేలకు, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూరాయని, రైతులకు మాత్రం ఎండిపోయిన బోర్లు మాత్రమే మిగిలాయని మండిపడ్డారు. రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలంటే పిల్లకాలువలు నిర్మించాల్సిందేనని శైలజానాథ్ స్పష్టం చేశారు.అనంతపురం తర్వాతే కుప్పంకు నీరు

అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన తర్వాతే కుప్పంకు నీళ్లు తరలించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఉద్యమం మాజీ మంత్రి శైలజానాథ్ ఆగదని హెచ్చరించారు.

**పాత పనులకే భారీ అంచనాలు**

2014--19 మధ్య హంద్రీ--నీవా మిగులు పనుల అంచనాలను అనవసరంగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. బీటీపీ, అప్పర్ పెన్నార్, 36వ ప్యాకేజీ పనుల్లో అసలు విలువ కంటే అనేక రెట్లు అంచనాలు పెంచి ఖర్చు చేశారని విమర్శించారు.

## పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి దంపతులు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 30:**





ఆషాఢమాసం పురస్కరించుకుని పెద్దాపురంలోని మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు మరియు పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు. అనంతరం అమ్మవారికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దవులూరి దొరబాబు, నాయకులు ఆధ్వర్యంలో వేద పండితులు ప్రసాద్ శర్మ, ఐవీ శాస్త్రి, శంకరశాస్త్రి ఆలయ మర్యాదలతో అనపర్తి మాజీఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ప్రసాద్ శర్మ, ఐవీ శాస్త్రి, శంకరశాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి సాయిప్రసాద్, రాష్ట్ర నాయకులు గోపు మురళి, రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడు వీరంరెడ్డి నాని, సీపేను సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాంత్రి భద్రతల పరిరక్షణకు తొలి ప్రధాన్యత ఇవ్వండి.. ఎమ్మెల్యే సునీత..

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై 30**



ధర్మవరం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథరాజు ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను కలిశారు. ధర్మవరం సబ్ డివిజన్ లోని రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. గతంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న వాటి గురించి చర్చించారు. నియోజకవర్గంలో తమకు ప్రశాంత వాతావరణం ఉండటమే ముఖ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. ఈ విషయంలో పార్టీలు కూడా చూడాల్సిన అవసరం లేదని.. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు

## శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అద్భుతం...

**అంకుశం న్యూస్, అనంతపురం,జూలై :30**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం చాలా అద్భుతంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్స్ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పేర్కొన్నారు.

గురువారం నాడు జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్లో భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమర్ యాదవ్ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు గత వైసిపి ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని అనేక ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వం తమ పైన కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. కరువు జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వం గ్రహించి విద్యా ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో విద్యార్థులందరూ పాఠశాల రావాలని ఈ మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం సొంత దగా విషయం అన్నారు. ఈ మధ్యాహ్న భోజనం మెనూలో కోడిగుడ్లు, చిక్కిలు,అరటి పండ్లు, రాగిజావా, వెజిటేబుల్ పలావ్, ఆకుకూరల పప్పు, మినరల్ వాటర్,సన్న బియ్యంతో అన్నం రుచికరంగా ఉందన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంత రుచికరంగా వడ్డిస్తున్నందుకు విద్యార్థులు అందరూ కృతజ్ఞతలు తెలిపారని తెలిపారు. ఈ పరిశీలనలో జేఏసీ నేతలు విజయ్, బీసీ రాజేష్, ప్రశాంత్,గోవర్ధన్, గోవింద్, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీనివాసులు రెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారని స్టూడెంట్స్ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పేర్కొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఇన్వెస్టరీ ప్రోగ్రాం..

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 30**



స్థానిక రాంనగర్ నారాయణ పాఠశాలలో ఇన్వెస్టరీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ.జి.యం. సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేసి నాయకులకు బాధ్యతలను గుర్తు చేశారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ నీలిమా మేడం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను చక్కగా నెరవేర్చాలని కోరారు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటి హెడ్ బాయ్, డిప్యూటి హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.జి. యం. సుధాకర్ రెడ్డి , క్లస్టర్ ప్రిన్సిపాల్ నీలిమా, ఏ.ఓ. నయాజ్ , అకడమిక్ డీన్ సుమంత్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

## "బద్లావ్ జరూరీ హై" - మార్పు కావాలి! కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పోస్టర్లు విడుదల



**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 30**

కేంద్రంలోని బి.జె.పి. ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ, సెప్టెంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరగనున్న "మారు అవసరం ర్యాలీ" కి సంబంధించిన పోస్టర్లను ఈరోజు సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ గత పదేళ్లుగా మోదీ ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి అని మోసం చేస్తోందని ఆరోపించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ధరల పెరుగుదల, విస్తరిస్తున్న అసమానతలు, బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా బిజెపి, ఆర్ఎస్ఎస్ మతపరమైన విభజనలు, ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు లేవు, పేపర్ లీకేజీలు, కాంట్రాక్ట్ ఉద్యోగాలతో భవిష్యత్తు అంధకారంగా ఉందని, రైతులకు ఎం ఎస్ పి లేదు, మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆగస్టు 6 నుండి 15 వరకు: పాదయాత్రలుఆగస్టు 17 నుండి 28 వరకు: ప్రజాసంఘాల ప్రచార ఆందోళనలు సెప్టెంబర్ చలో ఢిల్లీ – రాంలీలా మైదానం సిపిఐ ప్రధాన డిమాండ్లు:

1. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి
2. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి
3. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి
4. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి
5. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి
6. మహిళల రిజర్వేషన్ ను తక్షణం అమలుచేయాలి
7. కార్మికుల హక్కులను పరిరక్షించాలి
8. దళిత, ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి

"ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 17న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో రాయదుర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోతే మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని" హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,విద్యార్థి యువజన సంఘాలు, రైతు సంఘం, నాయకులు, తిప్పేస్వామి కావలి కోట్రేష్ ఆంజనేయులు రవీంద్రనాథ్ కుమార్ నాయక్ గోపీనాథ్ నజప్పా సదాశివరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంత విద్యార్థుల చదువుకు ఫ్రెండ్స్ ట్రస్ట్ చేయూత

**అంకుశం న్యూస్,తలుపుల,జూలై:30:**



తలుపుల మండల కేంద్రం ఈదులకుంటలపల్లి పంచాయతీ గిరిజన ప్రాంతమైన చంద్ర నాయక్ తాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా విద్యా సామాగ్రి అందించడం జరిగినది.ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ చంద్ర నాయక్ తాండ మండల కేంద్రం నుండి సుమారుగా 25 కిలోమీటర్ల దూరం కలదని విద్యార్థులు చదువు సామాగ్రి కోసం ఇంత దూరం రావాలి అంటే ఇబ్బందిగా గురవుతారని తెలుసుకొని పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే వసతుల కొరత కారణంగా విద్యకు దూరం కాకుండా విద్యార్థులు చదువులో ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు,విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగినది.పుస్తకాలు ఇవ్వడంతో తల్లిదండ్రుల హర్షం వ్యక్తం చేస్తూ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగేంద్ర స్కూల్ కమిటీ చైర్మన్ సుశీల విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని,పార్టీ అధ్యక్షుడుని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి ఇన్చార్జి మనోజ్

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:**





టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇటీవల టిడిపి అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గా తనను నియమించిన సందర్భంగా శ్రీనివాసరావు కి మనోజ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను మనోజ్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మనోజ్ రెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు